Non-Profit
Tax ID# 36-4528443

# TASA Vaartha తాసా వార్త

October 2010
www.tasatexas.org
info@tasatexas.org

**ముందు మాట:** మాధవరావు గోవిందరాజు

నమస్తే. ప్రియమైన సానన్టోనియో తెలుగు వారందరికి, తాసా సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు. ఈ డిసెంబర్ తో మీ తాసాకి ఎనిమిది సంవత్సరాలు నిండుతాయి. గత రెండు సంవత్సరాలు మా కార్యవర్గము నిర్వహించిన కార్యక్రమాలు మీఅందరికి ఆనందం చేకుర్చాయని ఆశిస్తున్నాను. ఈ రెండు సంవత్సరాలు నాకు చేదోడుగాఉన్న నా కార్యవర్గ సభ్యులకు, తాసా సభ్యులకు, దాతలకు నా కృతజ్ఞతలు. క్రొత్త కార్యక్రమవర్గము శ్రీ మూర్తి పాటమళ్ళగారి నాయకత్వముతో జనవరి నుండి తాసా కార్యక్రమాలు నిర్వహించటానికి ఎంతో ఉత్సాహముగా సన్నద్ధం అవుతున్నారు. ఈ నూతన కార్యవర్గ సభ్యుల పేర్లు ఈ దసరా కార్యక్రమములో ప్రకటిన్చబోతున్నాము. ఈదసరా కార్యక్రమముతో మేము టెక్సాస్ యునివర్సిటీలో తెలుగు క్లాసులు తీసుకుంటున్న ఇద్దరు విద్యార్థులకు స్కాలర్షిప్పులు, ఒక విద్యార్థికి (Chris Brahm, క్రిస్ బ్రహ్మ) కి సర్టిఫికేట్ ఇస్తున్నాము. మీరు తప్పక ఈ కార్యక్రమానికి విచ్చేసి వీరందరినీ అభినందిచవలసిందిగా కోరుతున్నాము. ఆ విద్యార్థుల పరిచయాలు ఈ సంచికలో చదవండి. మేము నిర్వహిస్తున్న కార్యక్రమాల నిర్వహణలో ఏవైనా మార్పులు, సలహాలు ఇవ్వదలచుకుంటే ఇదే మీకు అవకాశం. ఉగాది కార్యక్రమము తరువాత తాసా నిర్వహించిన కార్యక్రమ వివరాలు, అమెరికా "గుడివాడ" (టెంపుల్, టెక్సాస్) ఘనంగా జరిగిన టెక్సాస్ సాహిత్య సదస్సు రజితోత్సవాల వివరాలు మీరు ఈ సంచికలోచదవచ్చు. తాసా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు విజయవంతం కావటానికి కారణం మీ అందరి ప్రోత్సాహ, సహకారాలు, అందుకు మా కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు. సర్వే జనాసుఖినోభవంతు.

Next Event:
**సంక్రాంతి సంబరాలు**
**January 22, 2011**

**దావిన్ పటేల్** : మొదటి సారి తెలుగు క్లాస్ కి వచ్చినప్పుడు అది మూన్నాళ్ల ముచ్చటే అనుకున్నాను నేను. రెండో రోజు నేను క్లాస్ లోకి అడుగుపెట్టేసరికి, అతనితో పాటు ఇంకో నలుగురు ఉత్తర భారతీయులు, వొక పాకిస్తానీ తెలుగు క్లాస్ లో కూర్చొని వున్నారు. నేను రాగానే వాళ్ళు నా దగ్గిరకి వచ్చి, "దావిన్ చెప్పాడు క్లాస్ చాలా బాగుందని! మేము తెలుగు తీసుకుంటాం. మాకు అనుమతివ్వండి" అని అడిగారు. "ఒక వారం చూద్దాం" అన్నాన్నేను. అలా వచ్చిన ఆ అయిదుగురు ఉత్తరాది వాళ్ళూ , వొక పాకిస్తానీ అబ్బాయీ ఇవాళ రెండో సంవత్సరం క్లాస్ దాకా తెలుగుని విడిచిపెట్టలేదు. ఇప్పుడు మూడో సంవత్సరం తెలుగు పెట్టండి, మేము తీసుకుంటాం అని మా ఛైర్మన్ కి వాళ్ళే పిటిషన్ పెట్టే దాకా వెళ్లారు. ఆస్టిన్ తెలుగు క్లాస్ లో తెల్ల వాళ్ళు వుండడం ఆశ్చర్యం కాదు. కానీ, ఉత్తరాది వాళ్ళు వచ్చి తెలుగు తీసుకుంటూ, తెలుగు భాష మీద ప్రేమ పెంచుకోవడం అన్నది ఆస్టిన్ లో దావిన్ తోనే మొదలయ్యింది. ఇంతా చేస్తే, దావిన్ కి కనీసం ఓ తెలుగు గర్ల్ ఫ్రెండ్ కూడా లేదు! కానీ, తెలుగు మీద అతను ఎంత ఇష్టం పెంచుకున్నాడంటే, ఇంట్లో అమ్మతో మాట్లాడుతున్నప్పుడు గుజరాతీ మాటల మధ్య తెలుగు మాటలు వచ్చేస్తున్నాయట! దావిన్ ఇవాళ టెక్సాస్ యూనివర్సిటీ కాంపస్ లో చాలా మందికి వొక మోడల్ గా మారాడు. అతనూ, అతని మిత్రులు కాంపస్ లో దాదాపు వొక తెలుగు ఉద్యమమే నడుపుతున్నారు. కాంపస్ లో తెలుగు భాషా దినోత్సవం , తెలుగు సినిమా పండగ లాంటివి ఇవాళ దావిన్ అతని మిత్రులు ముందుండి చేస్తున్నారు. ఉత్తర భారతం, అమెరికన్ విద్యార్థులలో తెలుగు పట్ల పెరుగుతున్న ఈ ఆసక్తిని గమనించిన శాన్ ఆంటోనియో తెలుగు సమితి సభ్యులు, ముఖ్యంగా గోవింద రాజు మాధవ రావు గారు తెలుగేతర తెలుగు విద్యార్థులకి మనం వొక అవార్డు ఇస్తే బాగుంటుందని సంకల్పించారు. 250 డాలర్ల ఈ అవార్డు, ఉత్తమ తెలుగు విద్యార్థి అవార్డు దావిన్ కే ఇవ్వాలని తెలుగు విద్యార్థులంతా ముక్తకంఠంతో వోటేశారు. ఉత్తమ తెలుగు విద్యార్థి దావిన్ కి ఈ అవార్డు ఈ నెల 30 న శాన్ ఆంటోనియో లో జరిగే దసరా ఉత్సవాల్లో ప్రదానం చేస్తున్నారు. దావిన్ పటేల్ కి అభినందనలు. - **అఫ్సర్, ఆస్టిన్ తెలుగు మాస్టారు**



**జంపాల సిద్ధార్థ రంగా:** ఆస్టిన్ కి దగ్గిరలో వున్న టెంపుల్ టెక్సాస్ నివాసి. అతను టెక్సాస్ యూనివర్సిటీలో తెలుగు నేర్చుకుంటున్నాడు.అమ్మానాన్నల భాష రాకపోవడం సిగ్గుగా వుందని, తెలుగు ఎలాగయినా నేర్చుకోవాలన్న పట్టుదల వుందని క్లాస్ లో మొదటి రోజు అతను తనని తాను పరిచయం చేసుకున్నాడు. సిద్ధార్థ ఇప్పుడు తెలుగు రెండో సంవత్సరంలోకి అడుగు పెట్టాడు. అమ్మ, నాన్న, అక్క అనే పదాలు తప్ప ఇంకో తెలుగు పదం తెలియని సిద్ధార్థ ఇప్పుడు తెలుగులో చక్కగా మాట్లాడతాడు. రాస్తాడు. చదువుతాడు. క్యాంపస్ లో ఎవరయినా తెలుగు విద్యార్థి కనిపిస్తే తెలుగులో మాత్రమే మాట్లాడాలని నియమం పెట్టుకున్నాడు సిద్ధార్థ. ఇటాలియనో, మరో భాషో నేర్చుకునే వాళ్ళని కూడా "తెలుగు ఇటాలియాన్ ఆఫ్ ది ఈస్ట్. తెలుగు నేర్చుకోండి" అంటూ తెలుగు వైపు వాళ్ళకి ఆసక్తి కలిగిస్తాడు. నేను చాలా ఇష్టంగా వెళ్ళే క్లాస్ ఇది. ఈ గంట సేపూ చాలా ఉత్సాహంగా అనిపిస్తుంది నాకు." అంటాడు తెలుగు క్లాస్ గురించి. ఈ యేడాది శాన్ ఆంటోనియో తెలుగు అవార్డ్ సిద్ధార్థ కి రావడం పెద్ద ఆశ్చర్యమేమీ కాదు. ఈ అవార్డు సంగతి ప్రకటించగానే, "సిద్ధార్థ ఈ అవార్డుకి అన్నీ విధాలా తగిన వాడ"ని అందరూ అతన్ని అభినందించారు. సిద్ధార్థని మీరూ ఆభినందించండి. - **అఫ్సర్, ఆస్టిన్ తెలుగు మాస్టారు**



*Grand Sponsor of Dasara Program:*
**VK Orthodontics, P.A.,**
**2250 Thousand Oaks Dr., Suite 120, San Antonio**
**Tel: (210) 496-6262: www.vkorthodontics.com;**
**Saritha C.- Reddy, D.D.S., Ph.D.**

TASA thanks all life-members, members, sponsors, donors, and well-wishers who are responsible for TASA's successful completion of 8 years of service to Telugu community in San Antonio.

TASA sponsored a table at the Fund Raising Gala organized by Texas Indo-American Physician Society (TIPS) SW Chapter on September 18. This was made possible through a generous contribution by Prakash and Latha Nancherla.

This newsletter is sponsored by Dr. Seenu Reddy & Meera Ballal

సాన్ఆంటోనియో తెలుగు సంఘం

కార్యవర్గ సభ్యులు

President

Madhavarao Govindaraju

(210)690-3826

Vice President

Murthy Patamalla

(210)497-1333

Secretary

Prasad V. Kintada (KV)

(210)442-9496

Joint Secretary

Bapiraju Surampudi

(210)696-4120

Treasurer

Phani Atluri

(210)497-2573

EC Members

Sreeram Padala

(210)479-1655

Chandrasekar Reddy Meka

(210)273-1982

Panduranga Reddy Kadire

(210)-757-0297

Vaidehi Surya

(210)-497-5142

Usha Avula

(210)-490-8742

Working Group Members

Venkat Kodati

(210)787-3640

Suresh Modadugu

(719) 650-5941

Rambabu Vutukuru

(314)517-8168

Editor: Bapiraju Surampudi

# RECENT TASA PROGRAMS — UPDATES

## TASA UGADI 2010 REPORT

Telugu Association of San Antonio (TASA) successfully organized a cultural program celebrating Ugadi on March 27, 2010 at Maha Lakshmi Hall, Hindu Temple of San Antonio. The program started with delicious dinner mostly catered by Sarovar, a local restaurant. After the invocation song, the cultural program started with a light music song on Sreerama by Deepti Surampudi, Swapomti Surampurdi and Alekhya Sanghubatla. The program also included classical dances by Lalitha Lanka, Srividya Bhattar and Shruthi Bhattar, students from Kaveri Natya Yoga Circle. Nikhita Pathapati and Bhuvana Kamma rendered a Ramadaasu Keerthana 'Paluke Bangaramayya…', under the guidance of Guru Veena Prasad. Chidren participated in a fashion show and prizes were given to the winners in each age group. Sri Ramalinga Sastry garu, Priest from HTSA summarized Rashi phalaalu during his Panchanga Sharavanam. Madhav Rao Govindaraju, President, TASA honored Sri Sastry garu with a shawl. Winners of Essay Competition on the significance of Ugadi were given gift checks. The highlight of the program was the music concert by Nemani ParthaSasrathy (Parthu) and Sarada (Koka) Akunuri, who mesmerized the audience with a mixture of old and new songs. The program was sponsored by Gold Sponsors: SA Dream Homes (www.sadreamhomes.com) and Mustafa Asian and Middle Eastern Grocery (www.mustafagrocery.com). Silver sponsors for the program were Dr. Sudheer Gogu and PMJ Jewellers (www.pmj-jewellers.com). The program ended with a vote of thanks by Venkat Prasad Kintada, Secretary.

## Special Get-Together with Sri Jonnavithula Ramalingeswara Rao—Report

TASA organized a special get-together with Sri Jonnavithula Ramalingeswara Rao garu on March 29, 2010. Sri Jonnavithula is a well known poet, literary figure and popular cine writer. His latest literary creations, "Sree Ramalingaeswara Satakam" and "Telugu Vedam" have seen as novel literary experiments that were hitherto unheard of in Telugu literature. His wonderful experimental poems have created sensation in the Telugu literary world and were hailed as the first of its kind in the history of Telugu poetry. Sri Jonnavithula has also directed movies like "Somberi", "Pellam Pitchodu". The program was enjoyed by San Antonio Telugu Sahitya Abhimaanulu who attended the event. TASA thanks Sri Vanguri Chittenraju garu, Vanguri Foundation for bringing the artist to San Antonio and Sri Rajeshwar Rao & Jyothi Tekmal for hosting them.



**24th టెక్సాస్ తెలుగు సాహిత్య సదస్సు- వివరాలు:** తాసా 24 టెక్సాస్ సాహిత్య సదస్సు సాన్ అంటోనియోలో **ఏప్రిల్ 10న** ఘనముగా నిర్వహించారు. ప్రతి 6 నెలలకు ఒక్కక్క టెక్సాస్ నగరాలలో నిర్వహించబడుతున్న ఈ సదస్సుల రజితోత్సవం గుడివాడలో సెప్టెంబర్లో జరుగబోతోంది. సాన్ అంటోనియోలో జరిగిన కార్యక్రమములో డల్లాస్, హ్యూస్టన్, మరియు ఆస్టిన్ నుండి భాషాభిమానులు, సాహితి ప్రియులు అత్యంత ఆసక్తితో విచ్చేశారు. ప్రసాద్ తుర్లపాటిగారు, తెలుగు రామాయణాలు - ఒక విశ్లేషణ అనే వ్యాసము చదివారు. తెలుగు కవులు, కవయిత్రులు శీర్షికపై శేషగిరిరావు దేవగుప్తాపు గారు ప్రసంగిచ్చారు. సత్యం మందపాటి గారి ఆరుద్ర ఇంటింటి పద్యాలు - అమెరికా వంటింటి పద్యాలు, సత్యభామ పప్పుగారి భమిడిపాటి గారి "సర్వే జనా: సుఖినో భవంతు"సభ్యులను చాలా ఆనందిమ్పచేసాయి.

**Telugu Badi—Update:** Telugu Badi has started its Fall Session on September 19, 2010. The only motivation of this program is to inspire and motivate children to "learn" Telugu in a friendly class room atmosphere. Our Telugu Badi teachers have developed lesson plans to make Telugu learning a fun activity. We developed lesson plans that are appropriate for each age group and these are based on a game approach in teaching conversational Telugu where the kids will participate in role-playing activities. . TASA wants to thank Smt. Usha Kolli for providing us a venue for conducting the classes.

**Telugu Badi new Location: Little Chirub Childcare, 12415 Bandera Road, Helotes, TX 78023**.

Tel: (210) 638-9275; Schedule: November 7, 21; December 5, 19

## Special Discourse by Brahmasri Samavedam Shanmukha Sharma garu—Report



Telugu Association of San Antonio (TASA) invited Brahmasri Samavedula Shanmukha Sharma garu (బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు) to San Antonio for a special discourse on Kanakadharaa Stotram (కనకధారాస్తోత్రం) on June 26, 2010. బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు ( BrahmaSri Samavedam Shanmukha Sarma garu), is a scholar in Hindu scriptures ( Vedas, Upanishads and Puraanas) and is an eloquent speaker in Telugu. He is well known for his handling of the subtlest of the topics in Upanishads, with his interpretative expertise. He is credited with bringing about cultural and spiritual renaissance in Andhra Pradesh. He has received many titles: సమన్వయ సరస్వతి, వాగ్దేవి వరపుత్ర , ఆర్ష ధర్మోపన్యాస కేసరి. To further the cause of *Sanaatana Dharma*, he founded "Rushi Peetham" a Telugu language monthly newsletter promoting various Vedic & human values applicable to contemporary life. He is the editor and Chairman. Several of his popular items of discourses such as "*Soundarya Lahari, Sivananda Lahari, Ganapati Tatwam, Siva Tatwam, Krishna Tatwam, Ramayanam, Bharatam, Bhagavatam, Bhagavad Gita*" etc. are published in printed and multimedia formats by "Rushi Peetham". This program was co-hosted by the Hindu Temple of San Antonio. TASA thanks Sri Cheruvu Naryana Sastry garu and his family for hosting Sri Sarma garu and his entourage and Rambabu Vutukuru for providing transportation assistance. DVDs of the discourse are available at HTSA for a small donation to HTSA.

## Music Concert by Smt. Peddada Surya Kumari garu—A Report



TASA co-hosted a Carnatic Music Concert on May 15, 2010 by Smt. Peddada Surya Kumari. This event was sponsored by Sangeet Natya Circle of Friends and was conducted at the India Association of San Antonio (IASA) Community Center. **Smt Peddada Surya Kumari** was born in Tadepalligudem and presently lives in Kakinada, East Godavari district. Smt Surya Kumari is highly accomplished vocalist and is an "A" grade artist in Doordarshan and All India Radio. (www. Peddadasuryakumari.com). She started her concert with a Varnam, followed by compositions of Purandaradasa, Sri Tyagaraja, Annamacharya, and Bhakta Ramadas. The music concert was well attended and well appreciated by all carnatic music lovers. She was accompanied by Mahesh Iyer on Violin and Sreenivas Ponnappan on Mridangam.

**Gold Sponsor for Dasara Program:**
**India Store,** 5751 Evers Road
San Antonio, TX 78238 **&**
**Pavani Express,** 5755 Evers Road
San Antonio, TX 78238

**Gold Sponsor for Dasara Program:**
**Dr. Vanaja Kethireddy (MD)**



**Board Certified**
**Obstetrics / Gynecology**
**Lone Star OB/GYN Associates**
**Medical Center Tower One**
**7950 Floyd Curl Dr Suite 300**
**San Antonio, Tx 78229-3924**
**Ph: 210-615-0225; Fax: 210-614-0754**

### అమెరికా "గుడివాడ" (టెంపుల్, టెక్సాస్) తెలుగు సాహితీ వైభవం: ఘనంగా జరిగిన టెక్సాస్ సాహిత్య సదస్సు రజితోత్సవాల వివరాలు: సెప్టెంబర్ 25, 2010

(ఆధారము: సభా విశేష సంచిక, నరసింహారెడ్డి ఊరిమిండి, డల్లాస్)

టెక్సాస్ సాహిత్య సదస్సు రజితోత్సవం సందర్భముగా టెక్సాస్ ప్రధాన నగరాలయిన డల్లాస్, హ్యూస్టన్, సాన్ అంటోనియో మరియు ఆస్టిన్ నుండి భాషాభిమానులు, సాహితి ప్రియులు అత్యంత ఆసక్తితో "గుడివాడ" కి విచ్చేశారు. ఈ కార్యక్రమము గుడివాడ నివాసి శ్రీ వై.వి.రావు గారి ఆతిథ్యములో నిర్వహించబడినది. టెక్సాస్ సాహిత్య సదస్సు రజితోత్సవ రథ సారథి శ్రీ సత్యం మందపాటి కార్యక్రమ వివరాలను సభికులతో పంచుకున్నారు. మన సాన్ అంటోనియో నుండి పాల్గొన్న శ్రీ తుర్లపాటి ప్రసాద్ గారు ఆంధ్ర కవిత పితామహుడు అల్లసాని పెద్దన గారి కవిత వైభవాన్ని వర్ణించారు. మాధవ రావు గోవిందరాజు చలన చిత్రగేయాలపైన నిర్వహించిన "క్విజ్" అందరిని ఆకట్టుకుంది. డాక్టర్ మీనాక్షి చింతపల్లి మనస్సులోని భావనలను కధగా, కవితగా చదివి అందరి హృదయాలను కదిలించారు. స్వీయరచనా విభాగానికి శ్రీ శేషగిరిరావు దేవగుప్తాపు అధ్యక్షత వహించారు. పద్మ దేవగుప్తాపు, శేషగిరిరావు దేవగుప్తాపు, సుమ పోకల, ప్రసాద్ కాకి, రమణి విష్ణుభొట్ల, నాట్క వెంకటరావు, కీర్తన ప్రయాగ, రమేష్ ప్రయాగ, రఘుపతి బూర్ల, గిరిజా శంకర్ చింతపల్లి , రామ్ డొక్కా, అనంత్ మల్లవరపు వారి స్వీయ రచనలు చదివి సభికులను అలరిమ్పచేసారు. కార్యక్రమాన్ని ముగిస్తూ, శ్రీ సత్యం మందపాటి కార్యక్రమ విజయానికి చేయూత నిచ్చిన వంగూరి ఫౌండేషన్ వారికి, పలువురికి కృతజ్ఞతలు తెలియచేసారు.

Austin Hindu Temple, Austin has arranged a Samoohika Satyanarayana Pooja that will be performed by the priests from Annavaram Satyanarayana Swamy Temple. They will be bringing the utsava vigrahas from Annavaram. November 5 & 6. RSVP to: Events@austinhindutemple.org.

We welcome you with your family and friends to

# Dasara Celebrations

## on Saturday, October 30, 2010

at Maha Lakshmi Hall, Hindu Temple of San Antonio

18518 Bandera Road (Highway 16 N), San Antonio, TX 78023

Time: 5.30 – 10.00 PM

**Delicious Dinner will be served between 6.00 – 7.00 PM**

**Followed by Cultural Program**

**TASA General Body Meeting (GBM) will be held at 8.00 PM**

**Meet the New Executive Committee (2011-2014) Members**

**TASA**
**P.O. Box: 781853**
**San Antonio, TX 78278**